**విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్**

**పత్రికా ప్రకటన** **తేది.07-03-2017.**

# ఈవ్‌టీజర్స్‌పై మహిళా రక్షక్ బృందాల కొరడా

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ శాఖ మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేసి, విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈవ్‌టీజింగ్ ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది.

ఈ నేపథ్యంలో జనవరి 25 నుండి ఇప్పటివరకు (ది.06.03.2017) వరకు 200 మంది ఈవ్‌టీజర్లను విజయవాడ లోని పలు ప్రదేశాలైన కొండపల్లి ఖిల్లా సమీపంలో, రాఘవయ్య పార్క్ సమీపంలో, అజిత్ సింగ్ నగర్ పార్క్ సమీపంలో, రాఘవయ్య పార్క సమీపంలో, కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో, గాంధీజీ మహిళా కళాశాల సమీపంలో, కే.బి.న్. కళాశాల సమీపంలో, అప్సర థియేటర్ సమీపంలో, పండిట్ నెహ్రూ బస్సు స్టేషన్ సమీపంలో, రైల్వే మిక్స్‌హైస్కూల్ సమీపంలో, రాజీవ్ గాంధీ పార్క్ సమీపంలో, ఏ.కే.టి.పి.యమ్.స్కూల్ సమీపంలో, మరియు ఎస్.ఆర్.ఆర్. కళాశాల సమీపంలో, ఈవ్‌టీజర్స్‌ను పట్టుకోవడం జరిగింది. పత్రికాముఖంగా తెలియపరిచేది ఏమనగా సెక్సువల్ హెరాస్మెంట్ ఇన్ వర్కింగ్ ప్లేస్ యాక్ట్ 2013 ప్రకారం, ప్రతి కాలేజీ, ఇన్స్టిట్యూట్, హోటల్, రెస్టారెంట్లు మరి ఏ ఇతర సంస్థలో నైన 10 అంతకంటే ఎక్కువ మహిళలు పని చేసే చోట తప్పనిసరగా ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీ ఉండాలి. అదే క్రమంలో స్కూలు, కాలేజి, మరియు బ్యాకులకు 166 నోటీసులు సర్వ చేమడం జరిగింది. ప్రస్తుతం ఇప్పటి వరకు మొత్తం 200 మంది ఈవ్‌టీజర్లకు మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్యా, వాసవీ మహిళా మండలి సభ్యులు శ్రీమతి సుహాసిని దేవి, శ్రీమతి వేమూరి సత్యవతి, శ్రీమతి కె.విజయ, శ్రీమతి కె.పుష్యరాగం, శ్రీమతి కె.మణి గార్లతో కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. వీరిలో మైనర్లు-37 మంది, మేజర్లు-163 ఉన్నారు. వారిలో ఉద్యోగస్తులు-16 మంది, సింగల్ పేరెంట్ పర్సన్స్-20 ఉన్నారు.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు 'మహిళా మిత్ర'ను ఏర్పాటు చేసి తద్వారా మహిళా రక్షక్ బృందాలతో ఈవ్‌టీజర్లను అదుపులోకి తీసుకుని, వారిలో పరివర్తన కోసం చేస్తున్న ఈ విధానం విజయవాడతో ప్రారంభమవగా భవిష్యత్తులో రాష్ట్రంలోని 13 జిల్లాలకు విస్తరించేలా ప్రతి ఒక్కరూ తోడ్పాటునందిస్తూ, విజయవాడను నేరరహిత నగరంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించడం జరిగింది.

--- xx ---